


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 286, పేజీలు - 08

ఆదివారం, జనవరి 28, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## లోక్‌సభ

# సమర శంఖం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నిల సమరానికి తెలంగాణలో అధికార కాంగ్రెస్‌తోపాటు, బీజేపీ, బీఆర్ఎస్ సమాయత్తం అవుతున్నాయి. ఫిబ్రవరి రెండో వారంలో నోటిఫికేషన్ వస్తుందన్న ప్రచారం జరుగుతుండడంతో మూడు పార్టీలు సమరానికి సమాయత్తం అవుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అదే ఊపును లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగించాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు, సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటికే రెండుసార్లు సన్నాహక సమావేశాలు కూడా నిర్వహించారు. నామినేటెడ్ పదవుల ఆశచూపి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచిస్తున్నారు. కష్టపడేవారికి పదవులు వస్తాయని చెబుతున్నారు.

**బరిలో వీరు..**

కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కూడా సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈమేరకు అధిష్టానానికి కూడా అందజేశారని ప్రచారం జరుగుతోంది. సొంత పార్టీ నేతలతోపాటు, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చే ముగ్గురు, నలుగురి పేర్లు కూడా ఇందులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి, వంశీచందర్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, రేణుకచౌదరి, అంజన్‌కుమార్ యాదవ్, జానారెడ్డి, జగ్గారెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వివేక్ తనయుడితోపాటు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్‌నేత, కూడా కాంగ్రెస్ నుంచి పెద్దపల్లి ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. వీరితోపాటు అనేక మంది సీనియర్లు కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వారికి టికెట్ ఇచ్చే అవకాశం లేనట్లు తెలుస్తోంది.

**తెలంగాణ నుంచే బీజేపీ ప్రచారం..**

ఇక లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ తెలంగాణ నుంచే మొదలు పెట్టబోతోంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదివారం తెలంగాణ పర్యటనకు వస్తున్నారు. మహబూబ్‌నగర్, కరీంనగర్, నల్లగొండ జిల్లాలో సభలు నిర్వహించనున్నారు. ఈమేరకు షెడ్యూల కూడా ఖరారైంది. లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి తెలంగాణ నుంచి 10 స్థానాల్లో గెలవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉన్న సిట్టింగుల్లో బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కిషన్‌రెడ్డి పోటీ చేయడం దాదాపు ఖరారైంది. సోయం బాపురావు టికెట్‌పై అనుమానాలు ఉన్నాయి. ఆయన కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. దీంతో అక్కడ కొత్త అభ్యర్థిని బరిలో దించే అవకాశం ఉంది. ఇక మహబూబ్‌నగర్ నుంచి డీకే.అరుణ, జితేందర్‌రెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ముగ్గురు అభ్యర్థులను ఇప్పటికే ఎంపిక చేసినట్లు తెలిసింది. అమిత్‌షా పర్యటన తర్వాత అభ్యర్థుల ఎంపికపై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి మొదటి వారంలో టికెట్లు కూడా ప్రకటించే 6లో

## హ్యాట్రిక్‌పై గురి పెట్టిన

# మోదీ షా

**- రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌ల నియామకం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి బీజేపీ రంగం సిద్ధం చేసుకుంటోంది. హ్యాట్రిక్ సాధించేందుకు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగానే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లు, కో ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. బిహార్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా వినోద్ తవ్‌డే, ఝార?ండ్‌కి 6లో

## మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ

6లో



## పేదలకు అందుబాటులో లేని

# ప్రభుత్వ వైద్యం

8లో

# వెంట్రుక కూడా పీకలేరన్నాడు

**- ఎలక్షన్లకు ముందే ఓటమి అంగీకరించారు**



**అనంతపురం (ప్రశ్న న్యూస్)** 'మీ ఉత్సాహాన్ని చూశాడంటే సీఎం వైఎస్ జగన్ కు నిద్ర పట్టదు. ఆయనకు ఈ 74 రోజులు నిద్ర కరువయ్యేది ఖాయం. ఎక్కడ చూసినా జగన్ ను జనం ఛీ కొడుతున్నారు. జగనే ఆ పరిస్థితి కొని తెచ్చుకున్నాడని' టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో నిర్వహించిన రా! కదలి రా! సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రమంతా తెలుగుదేశం, జనసేన గాలి వీస్తోంది. ఇటీవల జగన్ ఇదే ప్రాంతంలో సభ పెట్టారు. ఇందుకు సాక్ష్యం ఇక్కడున్న పోలీసులే అని చంద్రబాబు అన్నారు. ఇక్కడికి వచ్చిన జనం స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలే. జగన్ సభలకు తరలించిన జనం కాదన్నారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14కి14 నియోజకవర్గాలు గెలిచి చరిత్ర సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. 'ఇటీవలే జగన్ తన ఓటమిని అంగీకరించాడు. జగన్ కు తాను ఓడిపోతున్నట్లు అర్థమైపోయింది. ఆయన ఓడిపోతున్నాడని సర్వేలు సైతం వచ్చాయి. జగన్ కు ఉన్న గర్వమంతా ప్రస్తుతం పూర్తిగా తగ్గిపోయింది. 2021లో ఎవరూ కూడా నా వెంట్రుక పీకలేడన్నాడు. అప్పుడు మనిషిలో అహంభావం పూర్తిగా ఉండేది. 2022లో ప్లీస్ నన్ను నమ్మండి ప్లీస్ నన్ను నమ్మండి అన్నాడు. 2023లో నాకు ఎవరి మీద నమ్మకం లేదు, నేను మిమ్మల్నే 6లో

## లక్షతో పాటు

# తులం బంగారం

**- కళ్యాణలక్ష్మి అమలుపై సీఎం రేవంత్ కీలక ప్రకటన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపర్చిన అధికారులు వాటిని వడపోసి అర్హుల జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు 6లో



## అభిమన్యుడిని కాదు

# అర్జునుడ్ని



**- షర్మిల అంశంపై జగన్**

- భీమిలి నుంచి ఏపీ సీఎం ఎన్నికల శంఖారావం
- సిద్ధం పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించిన వైసీపీ
- చంద్రబాబు, పవన్‌లపై జగన్ తీవ్ర విమర్శలు

**భీమిలి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత విశాఖ జిల్లా భీమిలి నుంచి ఎన్నికల సమర శంఖారావం పూరించారు. 'సిద్ధం' పేరుతో భీమిలిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఉత్తరాంధ్రలోని 34 నియోజకవర్గాల నుంచి వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సభ నిర్వహించిన సంగివలస ప్రాంగణం జనసంద్రంగా మారిపోయింది. భారీ ఎత్తున 6లో

## త్వరలో తెలంగాణలో

# కుల గణన

**- మరో ఎన్నికల హామీ అమలుకు ఆదేశాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలోనే తెలంగాణలో కుల గణన చేపడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి 6లో



## ఒక్కో ఆప్ ఎమ్మెల్యేకు

# రూ.25 కోట్ల బీజేపీ ఆఫర్

- బీజేపీపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు
- ఏడుగురు ఎమ్మెల్యేలను కలిసినట్లు ఆరోపణలు
- మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ చేస్తారని ప్రచారం 6లో

## ఫ్రీ బస్సు పథకంపై

# కేటీఆర్ వ్యాఖ్యలు

**- ఒక పథకం పెడితే, అన్నీ ఆలోంచి పెట్టాలి**

**- ఏదో బిల్డప్ కోసం పెడితే ఇలాగే ఉంటాయి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఒక పథకం పెడితే ముందూ, వెనుకా చూసుకొని.. అన్నీ సరిగ్గా ఉన్నాయా, లేదా చూసుకొని పెట్టాలి తప్ప, ఏదో చేసినమా అంటే చేసినం అనే దానికి ఆగమాగం చేయకూడదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకంపై కేటీఆర్ విమర్శలు చేశారు. ఈ పథకం వల్ల ప్రజలు దుష్పరిణామాలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పథకాలు ప్రవేశపెట్టే ముందు అన్నీ ఆలోచించుకోవాలని కాంగ్రెస్‌కు చురకలు అంటించారు. శనివారం (జనవరి 27) హైదరాబాద్‌లో పార్టీ ప్రధాన కార్యాలయం 'తెలంగాణ భవన్'లో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.'100 రోజుల్లో 6 గ్యారెంటీలు అని సంతకాలు పెట్టి మరీ ఇంటింటికీ గ్యారంటీ కార్డులు ఇచ్చారు కాంగ్రెస్ నాయకులు. 6లో




# డాక్టర్లు దైవంతో సమానం

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**- ప్రతి ఒక్కరికి ఓర్పు సహనంతో వైద్యం నిర్వహిస్తున్న డాక్టర్లు**

**- 12కోట్ల రూపాయలతో శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ఆధీకరణ పనులు ప్రారంభోత్సవం**



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తిని ఆరోగ్య హబ్ గా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా శ్రీకాళహస్తిలోని 100 పడగల ఆసుపత్రి ఆధునీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆసుపత్రి నుండి ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సూపరిండెంట్ విజయలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని ఏర్పాటు చేసిన అన్ని వార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉత్తమ సేవలు అందించిన, ఉద్యోగస్తులకు సత్కరించి మేమొంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,1999లో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి 100 పడక ఉండేదని చుట్టుపక్కల మండలాల నుంచే కాక పక్క నియోజకవర్గాల నుంచి కూడా అనేకమంది రోగులు ఈ ఆస్పత్రికి రావడంతో, వంద పడకల ఆస్పత్రి సాలకపోవడంతో వెంటనే తమ ప్రభుత్వం నాడు నేడు పథకం 6లో

ప్రజాప్రశ్న



## పూదరి సర్వేష్‌కు నామినేటింగ్ పదవి ఇవ్వాలని
## ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మండలం ధర్మారం వాస్తవ్యులు పూదరి సర్వేష్ గౌడ్ 20 సంవత్సరముల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నాడు నాలుగుసార్లు శ్రీధర్ బాబు గెలుపు కోసము ఎంతో కృషి చేసినాడు ఈ ఎలక్షన్లలో ప్రతి మండలంలోని సర్పంచులను ఎంపీటీసీలను మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ లను టిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించినాడు సర్వేశ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి సేవలను మంచితనాన్ని రాబోయే రోజులలో మరిన్ని వినియోగించుకోవాలని అనుకుంటున్నాము కావున మాయందు దయతలంచి సర్వే సు కు ఏదో ఒక నామినేటింగ్ మంచి పదవి ఇవ్వాలని శ్రీధర్ బాబు గారిని ప్రార్థిస్తున్నాము మంథని మండలం నుండి మారగోనశంకర్ మాజీ ఎంపిటిసి బూడిద లింగయ్య తోకల మల్లేష్ రామగిరి మహేందర్అరిగెల వెంకటర రాజం మాజీ వైస్ చైర్మన్ సింగిల్ విండో కాటారం కమాన్పూర్ మండలం సుందిళ్ల ఎంపీటీసీ జనగామ బుచ్చిబాబు కాంగ్రెస్ నాయకులు ఆకుల సత్యం రామగిరి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు నల్లాల శ్రీనివాస్ బండి సంపత్ ముత్తారం మండలం నుండి సీతంపేట సర్పంచ్ పులిపాక నగేష్ ఇండ్ల సది మామిడి వినోద్ పెసర శంకర్ మేడ శంకర్ శ్రీధర్ బాబు సార్ గారిని విజ్ఞప్తి చేస్తున్నాము సర్వేశ్ అన్నకు గత 20 సంవత్సరముల నుండి బీసీ సంఘాలలో పనిచేసిన అనుభవం ఉంది కావున మాయందు దయతలంచి సర్వే సు కు ఏదో ఒక నామినేటింగ్ మంచి పదవి ఇవ్వగలరని కోరుకుంటున్నాము ముత్తారం మండలం నుండి యాదగిరి రావు లింగారావు సంజీవరెడ్డి విజ్ఞప్తి. వీరితో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక ర్యాంపులు తనిఖీ

**- టీఎస్ఎండీసీ పీవో శ్రీధర్**



**ఏటూరునాగారం(ప్రశ్న న్యూస్)** నిబంధనలు అతిక్రమించి ఇసుక ర్యాంపులో అధిక లోడింగ్ చేసిన, అధిక లోడ్‌లతో ఇసుక లారీలు తరలించిన చట్ట ప్రకారం జరిమాన విధించటం తో పాటు కేసులు నమోదు చేయడం జరుగుందని టీఎస్ఎండీసీ పీవో.టీ. శ్రీదర్ ఇసుక క్వారీ నిర్వాహకులను హెచ్చరించారు. శనివారం రోజున ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాలో నిర్వహిస్తున్న అయ్యవారిపేట, ఒంటి చింత గూడెం ఇసుక ర్యాంపులను టీఎస్ఎండీసీ పీవో శ్రీదర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీవో శ్రీదర్ ఇసుక ర్యాంపు ఇసుక లోడింగ్ విధానంపై తనిఖీ నిర్వహించారు. అనంతరం ఇసుక ర్యాంపు నిర్వాహకులతో, సోసైటి అధ్యక్షులతో మాట్లడుతూ.. నిబందనలు విరుద్దంగా లారీలో ఇసుక అధిక లోడ్ చేయకూడదని అంతే కాకుండా అధీక ఇసుక లోడ్‌తో వెలుతున్న ఇసుక లారీల పై శాఖ పరమైన చర్యలు తీసుకోని జరిమాన విధించడం జరుగుతుందని అంతే కాకుండా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడానికి అదేశాలు ఉన్నాయని అయన హెచ్చరించారు.

## పోలీసుల తీరుతో
## ఇబ్బంది పడుతున్న వాహనదారులు





**ఏటూరునాగారం (ప్రశ్న న్యూస్)** గత 20 సంవత్సరాలు గా రోడ్డు బ్లాక్ చేసిన పోలీసు అధికారులు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు క్లియర్ చేయాలనీ మనవి చేసిన తుడుందేబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి ప్రకాష్. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారి 163 గత 20 సంవత్సరాలుగా క్రితం నక్సల్స్ ప్రభావితం ఎక్కువగా ఉండటం వలన పోలీసు ఉన్నత అదికారులు ప్రధాన జాతీయ రహదారినీ మూసివేయడం జరిగినది అప్పటి నుండీ ప్రస్తుత నేటి రోజు వరకు అది అలాగే ఉంది జాతీయ రహదారి మూసివేసే సరికి ఐటీడీఏ పీవో గెస్ట్ హౌస్ చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి బారి వాహనాలు కంటైనర్ వెళ్ళాలంటే ఒక్కో సారి ఇరుక్కుపోయి గంటల తరబడి సమయం పడుతుంది ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు ఆటో లు స్కూల్ వ్యాన్ లు స్కూల్ పిల్లలు గంటల తరబడి స్కూల్ విద్యార్థులు వేచి ఉండి నానా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం స్పందించి వెంఠనే జాతీయ రహదారి 163 పోలీస్ స్టేషన్ ముందు ఉన్న బారికెడ్లు చెక్ పోస్ట్ ద్వారములు తీసివేసి ఐటీడీఏ పీవో గెస్ట్ హౌస్ చుట్టూ కాకుండా డైరెక్ట్ గా వాహనాలు పంపించాలని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి ప్రకాష్ కోరారు.

## ఆదివాసి బిడ్డకు బహుమతి

**- అభినందించిన డిడి పోచం**



**మేడారం (ప్రశ్న న్యూస్ )** మేడారం మహా జాతరలో పోలీసుల సేవలను గుర్తించేలా చిత్రలేఖన పోటీలలో మూడవ బహుమతి పొందిన ఏటూరునాగారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల అకులవారిఘనపురం విద్యార్థిని అనుప్రియ నీ అభినందించిన ఐటీడీఏ డి డి పోచం ,పాఠశాల ప్రదనోపాధ్యాయురలు రేవతి,మరియు అధ్యాపక బృందం. మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరగనుంది. కాగా ఈ మహా జాతరలో పోలీసుల సేవలు హర్షనీయం. జిల్లా ఎస్పీ శబరిస్ జిల్లాలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మహా జాతరలో పోలీసుల సేవలను గుర్తించేలా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులుగా మూడవ బహుమతిగా ఏటూరు నాగారం బాలిక ఆశ్రమ పాఠశాల అకులవరి ఘనపురం విద్యార్థిని అనుప్రీయ గెలుపొందాగా.నిన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదగా భాహుమతి ప్రధానం చేశారు.అనుప్రీయా ను ఐటీడీఏ డి డి పొచం. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి మరియు అధ్యాపక బృందం ఉషారాణి, ప్రభ, సరస్వతి,నిర్మలచెంచయ, శ్రీలత.తులసి,అర్చన, చంద్రకళ,సుశీల,అరుణ,స్రవంతి, సమ్మయ్య రామ్మూర్తి,మధు,శంకర్ నారాయణ, సాంబయ్య ,కృష్ణమూర్తి అనూప్రియ నీ అభినందించారు.

## సర్వే పేరుతో పేద ప్రజల భూములు దోచేస్తున్నారు..

**- సీఎం జగన్ పై ఆనం ఫైర్..**

**నెల్లూరు :** ఫిబ్రవరి చివరిలో ఎన్నికల షెడ్యూల్ వస్తుంటే మొదటి వారంలోనే లక్షాముప్పైవేల ఎకరాల దోపిడీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే అనం రామనారాయణరెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రా-కదలిరా కార్యక్రమం ద్వారా నెల్లూరు వేదికగా రాష్ట్రంలో సాగుతున్న అప్రజాస్వామిక పాలనని ఎండగడతామని హెచ్చరించారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఇచ్చిన రా-కదలి రా అంటూ ఇచ్చిన పిలుపు ఇప్పుడు గుర్తొస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు తమకు జరిగిన అన్యాయాలు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల సర్వే పేరుతో పేద ప్రజల భూములు దోచేస్తున్నారన్న ఆనం.. రైతుల్లో ఆవేదన, ఆందోళన, అక్రందన ఉందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కొత్త కొత్త దోపిడీ పథకాలకు తెర తీస్తున్నారన్న ఆనం.. స్పెషల్ చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారులు, మేము చేయలేమని చెబితే వారిని సస్పెండ్ చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని ఫైర్ అయ్యారు. తమకూ చీఫ్ విప్, స్పీకర్ ఆఫీస్ నుంచి నోటీసు వచ్చిందని, వెంటనే స్పందించమని తిరిగి నోటీసు ఇచ్చారని చెప్పారు. అంతే కాకుండా ఒరిజినల్ డాక్యుమెంట్స్ పంపమని అడిగామన్నారు. పార్టీ పరంగా చంద్రబాబు ఆదేశాలు, లీగల్ సూచనలు మేరకు నిర్ణయం తీకుంటామని వివరించారు. మూడు సంవత్సరాల క్రితం గంటా శ్రీనివాస్ రాజీనామా ఇస్తే, ఇప్పుడు ఆమోదించారని పేర్కొన్నారు.

## ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం

**- నగర కమిషనర్ వికాస్ మర్మత్**

**నెల్లూరు** ఒకరు రక్తదానం చేస్తే మరొకరి ప్రాణాలను కాపాడుతుందని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అన్నారు. శనివారం నగరం లోని 47వ డివిజన్ కు చెందిన స్పందించే హృదయాలు స్వచంద సంస్థ ఆధ్వర్యంలో కోటమిట్ట మహాలక్ష్మి దేవి ఆలయం వద్ద మెగా రక్త దాన శిబిరంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ యువత ఇంత పెద్ద ఎత్తున వచ్చి రక్తదానం చేయడం మంచి పరిణామం అని పేర్కొన్నారు.గత 10 సంవత్సరాలనుండి రక్తదాన శిబిరాలను నిర్వహించడం హర్షనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 47.వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ స్పందించే హృదయ లు సంస్థను ప్రారంభం నుండి క్రమం తప్ప కుండా ప్రతి ఏడాది మెగా రక్త దాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకుల సేవలను ప్రశంశించారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి తోడ్పాటు రక్తదానం మాత్రమేనని శ్రీ రంగనాథ స్వామి దేవాలయ పాలకమండలి మాజీ చైర్మన్ పేర్కొన్నారు.అనుల్ మిత్రుబృందావనం 10 సంవత్సరాల క్రితం స్పందించే హృదయాలు అనే సంస్థను ఏర్పాటు చేసి ,ఆపదలో ఉన్న అనేక మందికి రక్త దానం చేసి ఆడుకుంటున్నారని రంగనాధస్వామి దేవస్థానం చైర్మన్ ఇలాపాక శివ కుమార్ అన్నారు.రక్త దానం చేయడం వల్లన ఒకవైపు ఒకరి సహాయం చేయడమే కాకుండా, రక్తదాతలకు మంచి ఆరోగ్యం ఉంటుందని యువత రక్తదానం విషయంలో ఎలాంటి సందేహం లేకుండా ముందుకీ రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖలీల్. కార్పొరేటర్లు వేలూరు మహేష్. కరీముల్లా ట్రాఫిక్ డీ యస్ పీ. అబ్దుల్ సుభాన్. వై సిపీ.49.డివిజన్ ఇన్ ఛార్జ్ వంద వాసి రంగా తదితరులు పాల్గొన్నారు.

## అన్ని డివిజన్లలో పటిష్టంగా దోమల నివారణా చర్యలు

**నెల్లూరు** నెల్లూరు నగర పాలక సంస్థ రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33 వ డివిజన్ వెంగళ్ రావు నగర్, నేతాజీ నగర్ ప్రాంతాల్లో దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మేయర్ స్రవంతిజయవర్ధన్ అధికారులను ఆదేశించారు. స్థానిక 33వ డివిజనులోని 6వ వీధిలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను మేయర్ శనివారం పర్యవేక్షించి డ్రైను కాలువల్లో ఆయిల్ బాల్స్ ను ప్రత్యక్షంగా వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా అన్ని డ్రైను కాలువల్లో లార్వా దశలోని దోమల నివారణకై ఆయిల్ బాల్స్ వేసి, మలాథిన్ మందును పిచికారీ చేయాలని సూచించారు. పెరిగిన దోమల నివారణకై క్రమం తప్పకుండా ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. గత ఏడాది డిసెంబరులో వచ్చిన మిచౌన్గ్ తుఫాను ప్రభావంతో డివిజనులోని డ్రైను కాలువల్లో వరద ప్రవాహాన్ని ఎక్కువగా ఉండటాన్ని గమనించామని, తుఫాను పరిస్థితులు తట్టుకునేలా డ్రైను కాలువలకు సపోర్టింగ్ గోడలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గతంలోనే ఆదేశించామని మేయర్ తెలిపారు. ప్రస్తుతం అందుకు తగిన విధంగా అవసరమైన నిర్మాణాలను డ్రైను కాలువలపై పూర్తి చేసామని మేయర్ వెల్లడించారు.డివిజను వ్యాప్తంగా దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, వీధుల్లో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులను మేయర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనులు ప్రతిరోజూ సక్రమంగా జరిగేలా, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే చెత్తను అందించేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈసందర్భంగా .స్థానిక 33వ డివిజన్ ఇంచార్జ్ మేఘనాధ్ సింగ్ మాట్లాడుతూ మేయర్ డివిజన్ ను సందర్శించి, వివిధ స్థానిక సమస్యలకు వెంటనే పరిష్కారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి స్థానిక నాయకులు అశోక్ దాస్, నగర పాలక సంస్థ శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**తాడేపల్లిగూడెం** నేటి సమాజంలో అంతరించిపోతున్న ప్రజా, యువ కార్మిక చైతన్యాన్ని కాపాడుకునేందుకు అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా విద్యార్థి స్థాయి నుంచే ప్రశ్నించే తాత్వాన్ని అలవర్చుకోవాలని బహుజన రక్షణ సంఘం స్కాలర్స్ వాయిస్ కన్వీనర్ కొణిదెల విజయ్ అన్నారు. శనివారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు స్కాలర్షిప్, వసతి గృహాల్లో నిర్వహణ అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొణిదెల విజయ్ మాట్లాడుతూ సంక్షేమమే లక్ష్యంగా సామాన్యుల పరిరక్షణ కొరకు నిరంతరం విద్యార్థులు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా ప్రజలకు కల్పించిన రాజ్యాంగ హక్కులను పరిరక్షణకు, అణిచివేతలపై గ్రామీణ స్థాయిలోని యువత నేటి సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకుని ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాలన్నారు. విద్యతోపాటు ప్రతీ విద్యార్థి రాజ్యాంగంలోని హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రశ్నించే తత్వం కలిగిన వారికి ప్రభుత్వం నుంచి అందే అభివృద్ధి సంక్షేమ వధకాలు సక్రమంగా అందుతాయన్నారు. మేధావులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంబేద్కర్ వాదుల, విద్యావేత్తలు మౌనం వీడి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాజకీయ నాయకులకు తలవంచకుండా పోరాట పటిమ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన రక్షణ సంఘం అధ్యక్షులు కొక్కిరిగడ్డ శ్యామ్, బహుజన సేన కోఆర్డినేటర్ గుంపుల సత్యకృష్ణ, విద్యార్థులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా నాలుగవ విడత సంబరాలు

**బిట్రగుంట** బోగోలు మండల కేంద్రమైన బిట్రగుంట ఎంపీడీవో కార్యాలయం నందు వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గం శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు బోగోలు మండల వైకాపా అధ్యక్షులు మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పొదుపు సంఘం మహిళలతో కలిసి ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కావాలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగు విడతలుగా ఆసరా పథకం ద్వారా 78,94 లక్షల అక్క చెల్లెమ్మలకు రూ 25,571 కోట్లు రూపాయలు చెక్కులను మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు అందజేయడం జరిగిందని.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొదుపు మహిళా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణాల మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వమే తీర్చే విధంగా వైయస్సార్ ఆసరా పథకాన్ని చేపట్టారన్నారు.
అందులో భాగంగా 4వ విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా 25,571 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరుకు మంగళవారం శ్రీకారం చుట్టారన్నారు.ఇందులో భాగంగా బోగోలు మండలానికి సంబంధించి 4వ విడత 750 డ్వాక్రా సంఘాలకు 5.56కోట్ల రూపాయలు వారి డ్వాక్రా మహిళల పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు తెలిపారు.పాత బకాయిలు అన్నీ కూడా వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు అన్ని ఆర్థికంగా బలోపేతమై వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు తెలిపారు .ప్రతి ఒక్క మహిళ కూడా వారు పొదుపు చేసుకున్నందుకు ఆ సంఘాల ద్వారా మంచి రేటింగ్ కూడా జరిగి బ్యాంకు నుండి మరింత ఎక్కువగా రుణ సదుపాయం పొందే అవకాశం ఉందన్నారు.సంఘాలు నిర్వహించే యూనిట్లు అన్ని కూడా నిలదొక్కుకొని మరింత ఆదాయం చేకూరాలని ఆకాంక్షించారు.నియోజకవర్గంలో అన్ని మహిళా సంఘాలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.2014 ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు పొదుపు రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పొదుపు మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.

## కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు.. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, దీనికి తోడు శనివారం కావటంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావటంతో ఆలయం కిక్కిరిసిపోయింది.. క్యూలైన్లు నిండి వెలుపల వరకు బారులు తీరారు.. స్వామి వారి దర్శనానికి గంట సమయం పడుతోంది.. వందలాది వాహనాలతో ఘాటు రోడ్డు, ఆలయ పరిసరాలు నిండిపోయాయి...

## తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిసిన తుగ్గలి నాగేంద్ర

**తుగ్గలి** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర వారి కుటుంబ సభ్యులు శుక్రవారం రోజున హైదరాబాదులోని చంద్రబాబు నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం చంద్రబాబుతో జరిగిన భేటీలో నాగేంద్ర కుటుంబ సభ్యులు చంద్రబాబు నాయుడుతో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేసినట్లు నాగేంద్ర దంపతులు తెలియజేశారు.పార్టీ యొక్క అండదండలు,నా అండదండలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని, ముందు ముందు మంచి భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు నాయుడు తెలియజేసినట్లు నాగేంద్ర దంపతులు తెలియజేశారు.తమపై ఇంత నమ్మకం ఉంచిన అధినేత చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేసి వచ్చామని రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర కుమారుడు వంశీ,మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్, మైనారిటీ నాయకులు అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 22న రోటి కపడా రొమాన్స్ ప్రపంచవ్యాప్తంగా విడుదల

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ డోస్ (టీజర్)కు అనూహ్యమైన స్పందన వచ్చింది.సెకండ్‌డోస్ లో భాగంగా విడుదల చేసిన ఈ సినిమాలోని అరెరె.. అరెరె అనే లిరికల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. మార్చి 22న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నలుగురు స్నేహితుల కథ ఇది. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈ చిత్రంలో చూపిస్తున్నాం. నేటి యువతరాన్ని అమితంగా ఆకట్టుకునే ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడా వున్నాయి. అభిరుచి గల నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌తో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు.తప్పకుండా ఈ చిత్రం యూత్‌కు ఓ ఫెస్ట్‌లా వుంటుంది× అన్నారు.హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి
ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి,

## దీనజనబాంధవుడిగా 'మనం సైతం' కాదంబరి కిరణ్

**- ఒకేసారి పలువురికి ఆర్థిక సాయం**
**- 'మనం సైతం'.. ఒక స్ఫూర్తి కిరణం!**
**- దశాబ్ద కాలంగా మనం సైతం సేవలు**
**- మరోసారి పరిమళించిన మానవత్వం**

కష్టానికి చలించటం మానవ సహజం.. పరుల దుఃఖానికి స్పందించటం మానవ సుగుణం.. ఉత్తమమైన మానవ జన్మకి పరమార్థం.. నిస్సాహాయులకు సాయం చేస్తూ దీనజనబాంధవుడిగా మారారు సినీ నటుడు కాదంబరి కిరణ్. తాజాగా ఒకేసారి పలువురికి ఆర్థిక సాయం చేసి మరోసారి మానవత్వం చాటుకున్నారు. హైదరాబాద్: సినీ నటుడు,'మనం సైతం' ఫౌండేషన్ నిర్వహకులు కాదంబరి కిరణ్ దాతృత్వం కొనసాగిస్తూనే వున్నారు. ఒకేసారి పలువురికి ఆర్థిక సాయం చేసి మంచి మనసు చాటుకున్నారు.రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెయిర్ స్టయిలిస్ట్, సీనియర్ నటి రంగస్థలం లక్ష్మికి 'మనం సైతం' కుటుంబం నుంచి రూ. 25,000 ఆర్థిక సాయం చేశారు. రంగస్థలం లక్ష్మికి మెరుగైన వైద్యం, కనీస అవసరాలను తీర్చేలా సాయం చేశారు.
మరోవైపు ఎనుముల విదిష అనే బాలికకు ముక్కుకు సంబంధించిన ఆపరేషన్ కోసం 'మనం సైతం' కుటుంబం నుంచి రూ. 25,000 ఆర్థిక సాయం చేశారు. అలాగే సినీ ఆర్టిస్ట్, డాన్సర్ చదువులతల్లి సూరేపల్లి చంద్రకళ ఉన్నత చదవుల కోసం ఇంగ్లాండ్ వెళ్లడానికి కొంత సాయం కోరితే మనంసైతం కుటుంబం నుంచి రూ. 25,000 ఆర్థిక సాయం చేశారు. ఇటీవల సీనియర్ నటి పావల శ్యామల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని రూ. 25,000 ఆర్థిక సాయం చేసిన కాదంబరి కిరణ్.. మరోసారి ఆమెకు రూ. 6 వేలు అందించారు. ఇలా చెప్పుకుంటూ పోతే.. ఈ పదేళ్లలో ఎంతో మందికి 'మనం సైతం' కుటుంబం నుంచి కాదంబరి కిరణ్ సాయం చేస్తున్నారు. అవసరార్థులకు చేతనైన సాయం కోసం కనకదుర్గమ్మ దయతో ఎప్పుడైనా, ఎవరికైనా, ఎక్కడైనా.. మనంసైతం సిద్ధంగా ఉంటుందని చెబుతారు కాదంబరి కిరణ్. దీనజనాద్ధోరణే "మనంసైతం" కుటుంబం ధ్యేయం, గమ్యం, జీవనం అంటారాయన.

## నోటీసులు పంపించడంపై రామచంద్రయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం

**అమరావతి :** అప్రజాస్వామిక విధానాలు, నియంత్రత్వ పోకడలు నచ్చకే వైసీపీ కి రాజీనామా చేశానని ఎమ్మెల్సీ రామచంద్రయ్య అన్నారు. ఆయనకు శాసన మండలి శనివారం నాడు నోటీసులు పంపించింది. నోటీసులు పంపించడంపై రామచంద్రయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పార్టీకు రాజీనామా చేయడంపై వివరణ ఇవ్వాలని ఈనెల 8వ తేదీన శాసన మండలి నుంచీ నాకు నోటీసులు అందాయి. నా సతీమణి ఆరోగ్య పరిస్థితి బాగోనందున, నోటీసులపై స్పందించడానికి నాలుగు వారాల వ్యవధి కావాలన్నాను. నాకు సమయం ఇవ్వకుండా, నా వివరణ కోరకుండా.. చర్యలకు ఉపక్రమించడం అన్యాయం.. రాజ్యాంగ విరుద్ధం. ఎమ్మెల్సీగా నేను వైసీపీకి విధేయుడినై ఉండాలా.. రాజ్యాంగానికి బద్ధుడినై ఉండాలా? ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి పరిపాలనలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తున్నారా" అని ఎమ్మెల్సీ రామచంద్రయ్య మండిపడ్డారు.

## కాంగ్రెస్‌లోకి డీఎల్, కడప నేతలతో షర్మిల మంత్రాంగం



**బద్వేలు** ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తిని పెంచుతోంది. నేతల పార్టీల మార్పు వేగంగా జరుగుతోంది. ఏపీలో పట్టు పెంచుకొనేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. వైసీపీ సీట్ల ఖరారు వేళ సీటు ఖరారు కాని నేతలు కొందరు టీడీపీ, జనసేన వైపు చూస్తున్నారు. షర్మిల సైతం గతంలో కాంగ్రెస్ లో పని చేసిన నేతలను తిరిగి యాక్టివ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా కడప జిల్లా సీనియర్లను పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నారు.కడప జిల్లాలో సీనియర్ నేత, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు సిద్దమైనట్లు ప్రచారం జరుగుతోంది. 2014 వరకు కాంగ్రెస్ లో పని చేసిన డీఎల్ రవీంద్రారెడ్డి చివరగా కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రిగా వ్యవహరించారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీకి దగ్గరయ్యారు. కొంత కాలంగా జగన్ వ్యవహార శైలి, ప్రభుత్వం పైన డీఎల్ ఆరోపణలు గుప్పిస్తున్నారు. తాను ఎన్నికల సమయంలో ప్రధాన పార్టీలో చేరుతానని చెబుతూ వచ్చారు. డీఎల్ సొంత నియోజకవర్గం మైదుకూరులో టీడీపీ నుంచి సుధాకర్ యాదవ్ ఉన్నారు. టీడీపీలో చేరినా సీటు దక్కే అవకాశం లేదు. దీంతో, డీఎల్ తిరిగి కాంగ్రెస్ లో చేరేందుకు సిద్దమయ్యారని కడప పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది.

## బయ్యారం జీపీ కార్యాలయాన్ని

# ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

**మధిర** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర మండలం బయ్యారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన గ్రామ పంచాయతీ కార్యాలయం భవనాన్ని ప్రారంభించారు. అయనకు గ్రామ సర్పంచ్ గొర్రె ముచ్చు ప్రకాశమ్మ, ఎంపీటీసీ జయరాజు, ఉప సర్పంచ్ కమతం రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.
భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2009 అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా బయ్యారం గ్రామం రావడానికి సరిగ్గా రోడ్డు ఉండేది కాదు. మండలంలో ఈ గ్రామం మూలకు విసిరి పడేసినట్టుగా ఉండేదని అన్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ గ్రామానికి వచ్చిన నేను ఎమ్మెల్యేగా గెలుస్తున్నాను. ఈ ఊరికి రోడ్డు వేసిన తర్వాతే వస్తానని చెప్పి రోడ్డు వేయించిన తర్వాతే వచ్చాను. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నాం. బయ్యారం మడుపల్లి మధ్యన ఉన్న చెరువు కట్ట వెడల్పు చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్నది. రాష్ట్రంలో పది కోట్ల మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారు. బయ్యారంలో చదువుకున్న యువతీ యువకులు ఎక్కువ మంది ఉన్నారు వీరి కోసం కూడా ఆలోచన చేస్తున్నామని అన్నారు.

## అర్ధరాత్రి హాస్టల్ బాత్‌రూమ్‌లోకి

# చొరబడి ఆగంతకులు

**– సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ పీజీ కాలేజీ**

**లేడీస్ హాస్టల్ వద్ద విద్యార్థినుల ఆందోళన**



**హైదరాబాద్ :** ;సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ పీజీ కాలేజీ లేడీస్ హాస్టల్ వద్ద విద్యార్థినులు ఆందోళనకు దిగారు. తమకు రక్షణ కల్పించాలంటూ నిరసన వ్యక్తంచేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి హాస్టల్ బాత్‌రూమ్‌లోకి చొరబడి ఆగంతకులు సైగలు చేశారు. దీంతో వారిని పట్టుకునేందుకు విద్యార్థునులు ప్రయత్నించగా.. ఇద్దరు పరారయ్యారు. ఒక్కడు మాత్రం వారి చేతికి చిక్కాడు. దేహశుద్ధి చేసి.. అక్కడే కట్టేశారు. కళాశాల గేట్లు మూసివేసి ఆందోళనకు దిగారు.సమాచారం అందుకున్న పోలీసులు హాస్టల్ వద్దకు చేరుకున్నారు. ఆంగతకుని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలిస్తుండగా విద్యార్థులు వారిని అడుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు నిందితుడిని తీసుకుపోవద్దంటూ అడ్డంగా కూర్చుకున్నారు. కాలేజీ ప్రిన్సిపాల్‌తోపాటు వీసీపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా వర్సిటీకి చెడ్డపేరు తెచ్చేలా అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

## 'ప్రమాద బాధితుని వైద్యానికి వెస్సో చేయూత'



**హైదరాబాద్ :** హైదరాబాద్ ఎల్బీ నగర్ నివాసి చెన్నోజు సాయి కిరణ్(35) వడ్రంగి పని చేసే వారు. చేతి వృత్తిని వదిలి గత కొద్ది సంవత్సరాలుగా స్థిరమైన ఆదాయం కొరకు ఉబర్ డ్రైవర్ గా నెల జీతానికి పని చేస్తున్నారు. గత నెలలో బంధువుల అంత్యక్రియల కార్యక్రమంలో తడి నేలపై జారటం వలన మడమ ఎముక విరిగింది. రేషన్ కార్డు లేని కారణంగా ఆరోగ్యశ్రీ లో చికిత్సకు అర్హత లేక స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో సుమారుగా రు?. 60,000/-ల ఖర్చుతో సర్జరీ చేయించు కున్నారు. సాయికిరణ్ కనీసం మూడు నెలల పాటు కదల కూడదని వైద్యుల సలహా. తదుపరి వైద్యానికి మరియు మందులకు గాను ఆర్థిక సహాయం చేయమని వెస్సోని ఆశ్రయించారు. వెస్సో గౌరవ దాతల సహకారంతో సాయికిరణ్ కురూ. 40,000/-లుఅందజేసింది. ఈ సందర్భంగా వెస్సో అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూఉపాధి కోల్పోయి, భార్య, ఇద్దరి చిన్నారులతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సాయి కిరణ్ చికిత్సకు ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న దాతలకు ధన్యవాదములు తెలిపారు.
పాకిస్థాన్‌లో విజృంభిస్తోన్న న్యుమోనియా..

# కోడి కత్తి దాడి ఒక నాటకం

**– దాడి కేసులో కోర్టులు, పోలీసులు, వైద్యులు విఫలమయ్యారు**

**– కాంగ్రెస్ మాజీ ఎంపీ చింతా మోహన్**



**తిరుపతి :** విశాఖ విమానాశ్రయంలో జరిగిన కోడి కత్తి దాడి ఒక నాటకం అని కాంగ్రెస్ మాజీ ఎంపీ చింతా మోహన్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... విశాఖ విమానాశ్రయంలోకి గుండుసూది కూడా ప్రవేశించలేని పటిష్ట భద్రత ఉంటుందని.. కోడి కత్తి దాడిలో జగన్ దేహం నుంచి రక్తం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. నిందితుడు శ్రీను వద్ద కత్తి లేదని భద్రతా సిబ్బంది స్పష్టం చేసిందన్నారు. కోడి కత్తి నిందితుడు శ్రీను ప్రాణాలు తీసేందుకు అధికార పార్టీ సిద్ధంగా ఉందన్నారు. దాడి కేసు విషయంలో కోర్టులు, పోలీసులు, వైద్యులు విఫలమయ్యారని తెలిపారు. దళితుడు, అమాయకుడు శ్రీనును ఇరికించడం అన్యాయమన్నారు. శ్రీనును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ఓట్ల కోసం దుర్మార్గానికి పాల్పడిన సీఎం జగన్.. దళిత ద్రోహిగా మిగిలిపోతారన్నారు. నిరుద్యోగ ద్రోహి చంద్రబాబు నాయుడు అంటూ మండిపడ్డారు. దుగ్గరాజపట్నం వద్దు అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. తిరుపతిలో 7,800 బెడ్ రూం ఇళ్లు నిలిపి వేసిన వ్యక్తి చంద్రబాబు అని వ్యాఖ్యలు చేశారు.
**అధికారంలోకి వస్తున్నాం...** దళితులు, ముస్లిం ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని చెప్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 28న తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌కు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రానున్నారని.. షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతోందని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 130 సీట్లతో పాటు 25 పార్లమెంట్ స్థానాలకు 20 స్థానాలు కైవసం చేసుకుంటుందని చింతా మోహన్ ఆశాభవం వ్యక్తం చేశారు.

## అవయవ దానముపై ప్రజలకు

# అవగాహన అవసరం




**హైదరాబాదు :** సృష్టిలో మానవుడి జీవితం నీటి బుడగ లాంటిది... ఏ క్షణములో ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి ఉంటుంది. అయితే కొందరు పూర్తి ఆయుష్షుతో నిండు నూరేళ్లు జీవిస్తారు. మరి కొందరు వివిధ రకాల వ్యాధులు ,అనుకోని ప్రమాదాల కారణంగా అర్ధాంతరంగా తనువు చాలిస్తుంటారు. ఎవరు ఎన్ని రకాలుగా పరమాత్ముడిని చేరినా... చిరంజీవిలా చరిత్రలో చిరస్థాయిగా నిలిచేది అవయవ దాతలు మాత్రమే. తాము చనిపోతున్నామని ముందే తెలిసినప్పటికీ తమ దేహం మట్టిలో కలవకముందే శరీరంలోని అవయవ దానాలు చేసి మరొకరికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నారు. కాగా చనిపోయిన తమ కుటుంబ సభ్యుల అవయవాలను దానం చేసేందుకు చాలా మంది వెనకడుగు వేస్తున్నారు. ఈ క్రమంలో వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి ఆధ్వర్యంలో జీవితకాల సభ్యులు ఊరు రా తిరుగుతూ అవయవ దానము పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ



మేరకు ఆకస్మాత్తుగా మృతి చెందిన తమ కుటుంబ సభ్యుల అవయవాలను ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి దానం చేసేందుకు చాలామంది ముందుకు వస్తున్నారని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు.
**వైద్యుల నిర్ధారణ తర్వాతే:** బ్రెయిన్ డెత్ అయిన రోగి వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నప్పుడు ఇద్దరు న్యూరాలజిస్టులు అతని పరీక్షిస్తారు. ఇలాంటి రోగులకు గుండె, కిడ్నీ, లివర్ ఇలా ఒక్కొక్కటి క్రమేనా పని చేయడం మానేస్తాయి. అలాంటి సమయంలో వైద్యులు అతడు తిరిగి కోలుకునే అవకాశం లేదని నిర్ధారించిన తర్వాత న్యూరాలజిస్టుల అనుమతి, బంధువుల అనుమతితోనే అవయవాలను సేకరించవచ్చు. బంధువుల అనుమతితో రోగి బ్లడ్ గ్రూపును పరీక్షించి, అదే బ్లడ్ గ్రూపు కలిగిన వ్యక్తికి అవసరమైన అవయవాలను మార్పిడి చేస్తారు.
**అవయవ దానముతో పునర్జన్మ:** మధుమేహనీ, రక్తపోటు తదితర కారణాలతోపాటు మందుల అధికంగా వాడటం వల్ల కిడ్నీలు పాడై డయాలసిస్ చేయించుకుని జీవిస్తున్న వారు ఇటీవల కాలంలో ఎక్కువగా కనిపిస్తున్నారు. మద్యం సేవించడం, ధూమపానం కారణంగా ఊపిరితిత్తులు, లివర్ పాడైపోవడంతో పాటు గుండె దెబ్బతిని మంచానికి పరిమితమైన వారు కోకొల్లలుగా ఉన్నారు. అయితే ఇలాంటి వారిలో చాలామందికి అవయవ మార్పిడి ద్వారానే పూర్తిగా కోరుకునే వీలుంటుంది. కొందరికి వారి బంధువులు అవయవాలు దానం చేస్తుండగా మరికొందరికి అవకాశం లేకపోవడంతో వారు అర్థాంతరంగా చదువు చాలిస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి పునర్జన్మ ఇచ్చేందుకు వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు జీవన్ దాన్ సంయుక్త ఆధ్వర్యంలో కృషి చేస్తున్నారు. ఈ మేరకు వారు నిత్యము ఊరు రా తిరుగుతూ అవయవ దానము పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వారి ప్రాణాలు కాపాడుతున్నామని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు.
**అవయవ దానం ఎవరు చేయవచ్చు:** ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడినా ఇతర కారణాల వల్ల కానీ గంటల వ్యవధిలో మరణిస్తాడని తెలిసినప్పుడు సదరు వ్యక్తి కుటుంబ సభ్యుల అనుమతితో ప్రధానమైన ఐదు అవయవాలను తీసుకొని వాటి అవసరమున్న ఎనిమిది మందికి అమర్చి పునర్జన్మ ప్రసాదించవచ్చు. రోడ్డు ప్రమాదాలలో తీవ్ర గాయాలైన మృత్యువాత పడుతున్న వారిని మనము నిత్యం చూస్తూనే ఉన్నాము. తలకు బలమైన గాయమై బ్రెయిన్ డెత్ కు గురవుతుంటారు. అలాంటి వారిని వెంటిలేటర్ పై ఉంచడం మినహా వారి ప్రాణాలు కాపాడడం సాధ్యపడదు. అయితే ఈ సమయంలో వారి అవయవాలు దానం చేసేందుకు బంధువులు ముందు కు రావాల్సి ఉంది. మరికొందరిలో హై బీపీతో మెదడులో రక్తస్రావం అయి బ్రెయిన్ డెత్ కు గురై దాదాపు మృత్యువుకు దగ్గరలో ఉంటారు. అలాంటి వారి నుంచి ఆరోగ్యంవంతమైన అవయవాలు సేకరించి కొందరికి పునర్జన్మ కలిగించే అవకాశం ఉంది. ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రమాదంలో బ్రెయిన్ డెత్ కు గురైనప్పుడు అతడి నుంచి రెండు కళ్ళు. రెండు కిడ్నీలు, గుండె, లివరు, ఊపిరితిత్తులు సేకరించి వాటిని ఏడుగురికి అమర్చుతారు. చిన్న పేగులు, ఎముకలు, మూలుగను కూడా సేకరించవచ్చు అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు.
**హామీ పత్రాల సేకరణ:** ప్రమాదాలు, ఇతర కారణాల వల్ల చనిపోతున్న వారు అవయవ దానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు జీవన్ దాన్ సంస్థలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఈ మేరకు అవయవ దానము చేయాలని నిర్వాహకులు జిల్లాలో నిత్యం అవగాహన సదస్సులు, ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. అలాగే అవయవ దానాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నవారి నుంచి హామీ పత్రాలను సేకరించి వారికి డోనార్ కార్డులు కూడా అందజేస్తున్నారు. ఇది ఇలా ఉండగా జిల్లాలోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చనిపోయిన తర్వాత తమ అవయవాలను దానం చేస్తామని హామీ పత్రాలను అందజేస్తున్నారు. అలాగే ఏదైనా ఆసుపత్రిలో రోగి బ్రెయిన్ డెత్ అయ్యారని తెలిస్తే వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి అవయవ దానము చేసే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి పేర్కొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో మరోసారి

# నిషేధిత మత్తుపదార్ధాలు పట్టివేత

**సంగారెడ్డి** జిల్లాలో మరోసారి నిషేధిత మత్తుపదార్ధాలు పట్టివేసారు. మత్తుపదార్ధాల అమ్మకాలకు అడ్డాగా దాబా హోటళ్లు మారుతున్నాయని ఆరోపణల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. సదాశివపేట (మం) సురారంలోని రాజస్థాన్ దాబాలో మత్తు పదార్ధాలు అమ్ముతూ ఇద్దరు నిందితులు దొరికిపోయారు. రాజస్థాన్ కి చెందిన అశోక్, రాకేష్ లను మత్తుపదార్ధాలు అమ్ముతుండగా ఎక్సయిజ్ అధికారులు రెడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితుల నుంచి హెరాయిన్ తయారు చేసే 355 గ్రాముల మత్తుపదార్థం స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి మత్తుపదార్ధాలు తెచ్చి దాబాకి వచ్చే వారికి అమ్ముతున్నట్టు నిందితులు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారం. రెండ్రోజుల క్రితం నందికందిలోని రాజస్థాన్ దాబాలోను మత్తుపదార్ధాలు పట్టుకున్నారు.

# దంపతుల ఆత్మహత్య

**అదిలాబాద్** అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కొల్హారీ గ్రామంలో విషాదం నెలకొంది. క్షణికావేశంలో పురుగుల మందు తాగి షేవాడే పల్లవి (20) అనే మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. బంధువులు ఆమెను రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది.
భార్య మృతిని తట్టుకోలేక రిమ్స్ ఆసుపత్రి పక్కనే భర్త షేవాడే విజయ్(28) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివాహం జిరిగి సంవత్సరం కాక ముందే దంపతులు విగతజీవులుగా మారారు. పల్లవి పుట్టింటి నుండి వచ్చిన రోజే ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు

## స్పీడ్ పెంచిన వైకాపా ఎమ్మెల్సీ

# బద్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసి గోవింద్ రెడ్డి

**బద్వేలు** బద్వేలు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి వేగం పెంచారు. నాయకులను కార్యకర్తలను గత కొద్ది రోజులుగా ఉత్తేజ పరుస్తున్నారు పార్టీ విజయమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. బద్వేల్ అసెంబ్లీ నియోజవర్గంలో మరోసారి వైఎస్ఆర్సిపి జెండా ఎగురువేయడం ఖాయమని ఆయన అంటున్నారు. నాయకులను కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ వారిలో ఉత్తేజం నింపుతున్నారు. సౌమ్యుడైన ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి వైకాపా రాజకీయాల్లో ఆ పార్టీ పుట్టినప్పుడు నుండి బద్వేలు అసెంబ్లీలో గోవింద్ రెడ్డి కీలక నేతగా ఉన్నారు. బద్వేల్ అసెంబ్లీ రిజర్వు కాకముందు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గోవింద్ రెడ్డినీ రాజకీయాల్లోకి తీసుకువచ్చారు అప్పట్లో గోవింద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన తర్వాత ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టినప్పుడు ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి బద్వేల్ అసెంబ్లీలో కీలక నేతగా ఉన్నారు. గోవింద్ రెడ్డి మాటకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎక్కడలేని విలువిస్తారు. అసెంబ్లీ రిజర్వ్ అయిన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థిగా అప్పటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి గోవింద్ రెడ్డి చెప్పిన కమలమ్మకు పార్టీ టికెట్ ఇచ్చారు. ఆమెను గోవింద్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించారు. ఆ తరువాత పులివెందుల మున్సిపల్ కమిషనర్ గా ఉన్న జయరాములు వైయస్సార్ సిపి అభ్యర్థిగా బద్వేల్ నుంచి పోటీ చేయించి మంచి మెజార్టీతో గెలిపించారు. ఆ తర్వాత డాక్టర్ వెంకటసుబ్బయ్యకు పార్టీ టికెట్ ఇప్పించి ఆయన కూడా గెలిపించారు. డాక్టర్ వెంకటసుబ్బయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆ తర్వాత జరిగిన బద్వేల్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో వెంకటసుబ్బయ్య సతీమణి డాక్టర్ సుధా కు వైకాపా టికెట్ ఇప్పించి లక్ష పైగా మెజార్టీతో గెలిపించారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తన సత్తా చాటాలని గోవింద్ రెడ్డి భావిస్తున్నారు. గోవింద్ రెడ్డి ప్రతిపాదించిన వారికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టికెట్ ఇస్తారని అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. పార్టీ టికెట్ విషయంలో ఎలాంటి వివాదాలు లేకపోయినప్పటికీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవర్ని ప్రతిపాదిస్తారు అనే విషయం ఇప్పటికీ స్పష్టం కావడం లేదు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధాకు మరోసారి పార్టీ టికెట్ వస్తుందని వైకాపా నాయకులు కార్యకర్తలు బలంగా చెబుతున్నారు. కానీ ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి తన మనసులో మాట ఇంతవరకు బయట పెట్టడం లేదు. కాగా నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వైకాపా బలంగా ఉందని చెప్పాలి. ప్రత్యర్థి పార్టీ కూడా బలంగా ఉండడంతో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు బద్వేల్ అసెంబ్లీలో రసవత్తరంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య పోరు తీవ్రంగా ఉంటుందని పరిశీలకులు ఇప్పటినుంచి భావిస్తున్నారు.

## అవినీతి ఉద్యోగిని రెడ్ హ్యాండెడ్‌గా

# పట్టుకున్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్

**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ లో యార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సత్యనారాయణ అనే ఉద్యోగి అవినీతికి పాల్పడుతుండగా ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెద్దతాడేపల్లి వద్ద ప్రతి శని,సోమవారాలలో మేకల సంత జరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మేకలు,గొర్రెలు పెంపకం దారులు ఇక్కడకు వాటిని తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. దీని మీద జీవానికి కొంత మొత్తం మార్కెట్ కమిటీ సెస్సు వసూలు చేస్తుంది. అయితే మేకల సంత ద్వారా మార్కెట్ కమిటీకి రావాల్సినంత ఆదాయం రావడంలేదని, ఉద్యోగులు చేతివాటం ద్వారా ప్రక్కదారి పడుతుందని గతం నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏఎంసీ ప్రస్తుత చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ దీని మీద ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇప్పటికే అధికారులతో సమావేశం నిర్వహించి మేకల సంతలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, మార్కెట్ కమిటీకి రావాల్సిన ఆదాయాన్ని ఖచ్చితంగా రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆకస్మిక తనిఖీ లో భాగంగా శనివారం ఉదయం మేకల సంత వైపు వెళుతూ చేతివాటం ప్రదర్శించిన ఉద్యోగి సత్యనారాయణ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మేకలతో వెళుతున్న ఒక వ్యాన్ డ్రైవర్ నుంచి ఆ ఉద్యోగి డబ్బులు తీసుకుంటుండగా ప్రత్యక్షంగా చూసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని నిలదీశారు. డబ్బులు ఇచ్చిన ఆ వ్యక్తిని, డబ్బులు తీసుకున్న ఆ ఉద్యోగిని కూడా అక్కడికక్కడే నిలదీసి విచారించారు. ప్రభాకర్ కు చైర్మన్ సంపత్ ఫోన్ ద్వారా తెలియజేసే అవినీతికి పాల్పడిన ఉద్యోగిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. అవినీతిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోకపోతే అవసరమైతే సెక్రటరీ పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసేందుకు కూడా వెనుకాడేది లేదని ఏఎంసీ చైర్మన్ సంపత్ స్పష్టం చేశారు. ఈ విషయమై ఏఎంసి సెక్రెటరీ ప్రభాకర్ ను వివరణ కోరగా మేకల సంతలో ఆదాయం పక్కదారి పట్టకుండా నిరంతరం పర్యవేక్షించేలా సూపర్వైజర్లను నియమించమన్నారు. అలాగే చైర్మన్ ఆకస్మిక తనిఖీ లో చేతివాటం ప్రదర్శిస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన యార్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ పై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ ఆకస్మిక తనిఖీ లో రెడ్ హ్యాండెడ్ గా అవినీతి ఉద్యోగిని పట్టుకుని మార్కెట్ కమిటీ ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది.

# కామారెడ్డి ఎమ్మెల్యే సంచలన నిర్ణయం

**కామారెడ్డి** కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రోడ్డు వెడల్పు కోసం తన సొంత ఇంటిని కూల్చేసారు. అశోక్ నగర్ మీదుగా పాత బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పుపనులు అధికారులు చేపడుతున్నారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న పలు వ్యాపార సముదాయాలు, నివాసాలను తొలగించాల్సి వస్తోంది. ఆదే దారిలో వున్న తన ఇంటిని కూల్చేయడానికి ఎమ్మెల్యే స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.

## శివరాంపల్లి రైల్వే స్టేషన్‌లో మహిళ ఆత్మహత్య



**రంగారెడ్డి** రంగా రెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శివరాంపల్లి రైల్వే స్టేషన్ లో విషాదం జరిగింది. శివరాంపల్లి రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారం కాచిగూడ రైల్వే పోలీసులు, మైలార్ దేవ్ పల్లి పోలిసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# భార్యాభర్తల బలవన్మరణం



**అదిలాబాద్** నవవధువులైన భార్యాభర్తలు బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది.. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి కు చెందిన చోపాడే విజయ్ కి ఇటీవల పల్లవి తో 8 నెలల క్రితం వివహమైనది. అయితే శుక్రవారం భార్య పల్లవి పురుగుల మందు తాగి ఆత్మహత్య కు యత్నించిగా, ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె రాత్రి మృతి చెందింది. అనంతరం భర్త విజయ్ సైతం ఆదిలాబాద్ పట్టణంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో నవవధువులు ఇద్దరు ఆత్మహత్య కు పాల్పడడం విషాదం నెలకొంది. భార్యాభర్తల బలవన్మరణాలకు కుటుంబ కలహాలు కారణం కావొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు..ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .


# కేరళ గవర్నర్ తీవ్ర ఆగ్రహం?

**– రోడ్డుపై బైఠాయింపు**

**కొల్లం** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ తాజాగా తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. కొల్లాం జిల్లాలో ఆయన కాన్వాయ్ వెళ్తుండగా ఎస్ఎఫ్ఐ నేతలు నల్లజెండాలతో నిరసనలు తెలిపారు. దీంతో కారు దిగిపోయిన గవర్నర్, రోడ్డు పక్కన టీ షాపు వద్ద బైఠాయించారు. వారిని ఎందుకు అడ్డుకోలేదంటూ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులే చట్టాన్ని మీరితే కాపాడేది ఎవరంటూ ప్రశ్నించారు. కాగా.. వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# గజిబిజి గందరగోళంగా
# కెప్టెన్ మిల్లర్

తమిళ సినిమా 'కెప్టెన్ మిల్లర్' అదే పేరుతో తెలుగులోకి డబ్బింగ్ చేసి విడుదల చేశారు. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమా తమిళంలో సంక్రాంతికి అంటే జనవరి 12న విడుదల చేశారు. అక్కడ ఈ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది. ఇది ఒక పీరియడ్ డ్రామా, బ్రిటిష్ వారు భారతదేశాన్ని పాలిస్తున్న రోజులనాటి కథ. ఈ సినిమాలో కన్నడ నటుడు శివరాజ్ కుమార్, తెలుగు నటుడు సందీప్ కిషన్ ప్రత్యేక పాత్రల్లో కనపడతారు. ఈ సినిమాకి కథతో పాటు దర్శకత్వం కూడా అరుణ్ మతీశ్వరన్ చేశారు. ధనుష్ కెరీర్ లో ఈ సినిమా బ్జడెట్ ఎక్కువ పెట్టిన తీసినది. ఈ కథ బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని పాలిస్తున్న రోజుల్లో, సంస్థానాలు, రాచరికాలు కూడా వున్న ప్రదేశంలో, సుమారు 1930లో జరిగే కథ. అగ్నీశ్వర (ధనుష్) ఒక గ్రామంలో తన తల్లితో ఉంటూ ఉంటాడు, కానీ అతనికి, అతని సహచరులకు ఆ గ్రామంలో కుల వివక్ష కారణంగా గుడిలోకి అడుగుపెట్టనీయరు. కనీసం గౌరవం సంపాదించాలంటే సైన్యంలో చేరితే వస్తుంది అని బ్రిటిష్ సైన్యంలో చేరతాడు. బ్రిటిష్ ప్రభుత్వం అందరికీ పేర్లు మారుస్తూ ఉంటుంది, ఇతనికి మిల్లర్ అని కొత్త పేరు ఇస్తారు. బ్రిటిష్ సైన్యంలో ఉంటూ ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారతీయుల్ని చంపుతాడు మిల్లర్, అలా కొంతమందిని చంపాక కోపం వచ్చి తన పై వున్న బ్రిటిష్ అధికారిని చంపేస్తాడు. బ్రిటిష్ ప్రభుత్వం మిల్లర్ ని పట్టుకోబోతే తోటి సైనికుడు రఫీక్ (సందీప్ కిషన్) సాయంతో తప్పించుకుంటాడు. అక్కడి నుంచి అగ్నీశ్వర అలియాస్ మిల్లర్ దొంగగా మారతాడు. ఒకసారి అగ్నీశ్వరని సిపాయిల బారి నుంచి ఆ ఊరి మహారాజు కుటుంబానికి చెందిన అమ్మాయి భానుమతి (ప్రియాంక అరుల్ మోహన్) రక్షిస్తుంది. దొంగగా మారిన మిల్లర్ కి ఊరి గుడిలోని విగ్రహాన్ని దొంగిలించి తెమ్మని చెపుతారు, అతను సరే అంటాడు. ఇంతకూ మిల్లర్ దొంగతనం చేసిన ఆ విగ్రహం ఎవరిది? దానికి ఆ ఊరుకి సంబంధం ఏంటి? శివన్న (శివరాజ్ కుమార్) ఎవరు, అతని పాత్ర ఏంటి? శివన్నకి, మిల్లర్ కి ఎటువంటి సంబంధం వుంది, ఇవన్నీ సినిమా కథగా మలిచారు. కుల వ్యవస్థ, పోరాటాలు సినిమా ప్రారంభం అవటం బాగానే వుంది, కానీ ఆ తరువాతే గాడి తప్పుతుంది. ప్లాష్ బ్యాక్ లోకి




కథ రావటం, మళ్ళీ ముందుకి వెనక్కి ఇలా ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా పూర్తిగా యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమాగా మలిచాడు దర్శకుడు. ఒక దశలో అయితే సినిమా ఎప్పుడు అయిపోతుందా అని ప్రేక్షకుడు అనుకునేట్టు చేసాడు దర్శకుడు. కథ నేపథ్యం ఎప్పుడో 1930 సంవత్సరం కాలం నాటిది కానీ గ్రామం లో మగ్గుతున్న ప్రజలకి ఆధునిక ఆయుధాలు రావటం, అవి ప్రయోగించే విధానం తెలియటం ఆ పోరాట సన్నివేశాలు కథ ఎక్కడ నుంచే ఇంకో దగ్గరికి వెళ్లి అసలు ఏమి జరుగుతోందో కూడా అర్థం కాదు. దర్శకుడు దృష్టి పెట్టి ఉంటే ఈ సినిమా మరిం త మంచిగా సాగేది. చివరగా, 'కెప్టెన్ మిల్లర్' సినిమా ఒక మంచి కథతో ప్రారంభం అవు తుంది, బ్రిటిష్ ప్రభుత్వ అండతో అక్కడ వున్న రాచరిక కుటుంబాలు ఒక కులం వారిని ఎలా అణగదొక్కుతున్నారు, ఇంకో పక్క బ్రిటిష్ ప్రభు త్వానికి వ్యతిరేకత ఈ నేపథ్యంలో ఉండాల్సిన కథ ఎక్కడికో వెళ్ళిపోయి ప్రేక్షకుడికి నిరాశ పరిచింది.

# సూర్యతో విడాకులు అంతా తూచ్

## - పిల్లల చదువు కోసమే ముంబైకి వచ్చా - పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన నటి జ్యోతిక



కోలీవుడ్ స్టార్ జంట సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకోనున్నట్లు గత కొన్నాళ్లుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా జ్యోతిక కుటుంబానికి దూరంగా ఉంటూ ముంబైలో ఉంటున్నారు. కుటుంబంలో గొడవలు ఉన్నా పిల్లల చదువుల కోసమే ముంబైకి షిఫ్ట్ అయినట్లు జ్యోతిక క్లారిటీ ఇచ్చారు. అయితే వీరిమధ్య గొడవలు తారాస్థాయికి చేరుకున్నాయని సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకుంటున్నారని వార్తలు ఒక్కదాని వెంట మరొకటి వస్తూనే ఉన్నాయి. కుటుంబ కలహాలతోనే వీరు ముంబైలో ఉంటున్నారన్న వార్తలు మాత్రం హల్చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ వార్తలపై జ్యోతిక మొదటిసారిగా స్పందించారు. నాకు సూర్యకు మధ్య ఎలాంటి గొడవులు లేవు. పిల్లల చదువుతో పాటు తను బాలీవుడ్ సినిమాలకు కమిట్ అవ్వడం.. నా తల్లిదండ్రుల ఆరోగ్యం బాగొలేకపోవడం వంటి కారణాలతో తాను ముంబైకు షిఫ్ట్ అయినట్లు చెప్పుకొచ్చారు జ్యోతిక. సూర్య చాలా మంచి వ్యక్తి అని.. మా ఇద్దరికీ విడాకులు తీసుకునే ఆలోచన లేదని చెప్పింది. పిల్లల చదువులు పూర్తవ్వగానే తాము చెన్నై తిరిగి వస్తామని జ్యోతిక వెల్లడించింది.

# సంఘీ అంటూ
# రజనీకాంత్‌పై విమర్శలు


## - ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్న కూతురు ఐశ్వర్య

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఐశ్వర్య రజినీకాంత్ డైరెక్ట్ చేస్తున్న లాల్‌సలామ్ . విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఐశ్వర్య రజినీకాంత్ ప్రమోషన్స్ వేగం పెంచింది. రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా ఆడియో లాంఛ్ ఈవెంట్ చెన్నైలో గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో ఐశ్వర్య మాట్లాడుతూ.. రజినీకాంత్ పై వస్తున్న ట్రోల్స్‌పై తాజాగా స్పందించింది. సోషల్‌మీడియాలో మా నాన్న 'సంఘీ' అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నిజానికి సోషల్‌మీడియాకు నేను చాలా దూరంగా ఉంటా.. ఆన్‌లైన్ నెగెటివిటీ గురించి నా టీమ్ తరచూ చెబుతుంటుంది. అలాగే నాన్నగారి పై వస్తున్న నెగటివిటీ గురించి కూడా నా టీమ్ ద్వారా తెలుసుకున్నాను. మేమూ మనుషులమే. మాకూ భావోద్వేగాలు ఉంటాయి. ఈ మధ్యకాలంలో నా తండ్రిని 'సంఘీ' (హిందుత్వ ఐడియాలజీని ఫాలో అయ్యేవారు) అంటూ విమర్శలు చేస్తున్నారు. అయితే 'సంఘీ' అంటే మొదట్లో నాకు కూడా తెలిదు. కానీ తర్వాత దానికి అర్థం తెలుసుకున్నా. ఒక రాజకీయ పార్టీ(బీజేపీ)కి మద్దతు ఇచ్చేవారిని 'సంఘీ' అని పిలుస్తారని తర్వాత తెలుసుకున్నాను. రజనీకాంత్ సంఘీ కాదు. నాన్న అలాంటి వారే




అయితే లాల్ సలామ్ చిత్రంలో మొయినుద్దీన్ భాయ్ పాత్రలో నటించే వారే కాదు. దయచేసి ఇలాంటివి ఆపండి అంటూ ఐశ్వర్య చెప్పింది. అయితే కూతురు మాటలు విన్న రజనీకాంత్ అక్కడే కన్నీళ్లు పెట్టుకున్నారు.

# 250 కోట్ల క్లబ్‌లో
# హనుమాన్




టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్' భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఇండియన్ తొలి ఒరిజినల్ సూపర్‌హీరో మూవీగా ఈ చిత్రం రాగా తేజ సజ్జా, అమృత అయ్యర్ ప్రధాన పాత్రల్లో నటించారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. తాజాగా ఈ చిత్రం 17 రోజుల్లో వరల్డ్ వైడ్‌గా రూ.250 కోట్ల మార్కును అందుకుంది. ఇక రానున్న రెండు రోజులు వీకెండ్ రావడంతో ఈ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది.హనుమాన్ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి తెరకెక్కించగా.. కోలీవుడ్ భామ అమృతా అయ్యర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్, రాజ్ దీపక్ శెట్టి, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి గౌరా హరి-అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. జాంబిరెడ్డి తర్వాత తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో ఈ సినిమాను జనాలు క్యూ కడుతున్నారు.

# కంగువలో విలన్ పాత్ర పోస్టర్ విడుదల




ప్రస్తుతం చాలావరకు హీరోలు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్‌పై ఫోకస్ పెడుతున్నారు. పైగా ఈ ప్రాజెక్ట్స్ తెరకెక్కించే క్రమంలో బ్జడెట్ విషయంలో కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ అవ్వడం లేదు. అలాంటి హీరోల్లో సూర్య కూడా ఒకరు. ప్రస్తుతం సూర్య 'కంగువ' అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. ఇప్పటివరకు 'కంగువ' నుంచి విడుదలయిన ప్రతీ గ్లింప్స్, పోస్టర్స్.. సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచేశాయి. ఇందులో సూర్య.. మునుపెన్నడూ కనిపించని అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇక ఈ సినిమాలో విలన్ ఎవరో తాజాగా రివీల్ చేశారు మేకర్స్. వివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కంగువ'లో టైటిల్ రోల్ ప్లే చేస్తున్నాడు సూర్య. ఇక తనను ఢీ కొట్టే విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ నటిస్తున్నట్టు మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. జనవరి 27న బాబీ డియోల్ పుట్టినరోజు కావడంతో 'కంగువ'లో విలన్ తానే అని చెప్తూ ఒక స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో బాబీ.. ఉధిరన్ అనే పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది.

హీరో సూర్య కూడా బాబీ డియోల్‌కు బర్త్ డే విషెస్ చెప్తూ.. ఈ పోస్టర్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. 'హ్యాపీ బర్త్ డే బాబీ డియోల్ బ్రదర్. మీ ఫ్రెండ్‌షిప్‌కు థాంక్యూ. కంగువలో గొప్ప ఉధిరన్‌లాగా కనిపించడం కోసం మీ ట్రాన్స్‌ఫార్మేషన్ అదిరిపోయింది. ప్రేక్షకులందరూ ఆయన కోసం ఎదురుచూడండి' అనే క్యాప్షన్‌తో లుక్‌ను ట్వీట్ చేశాడు సూర్య.

## పేదలకు అందుబాటులో లేని

# ప్రభుత్వ వైద్యం



- వేళకు రాని డాక్టర్లు రోగులకు సిబ్బందే వైద్యమే దిక్కు
- అన్ని వ్యాధులకు ఒకే మందు
- గర్భిణిలకు పంపిణీ చేసే పథకాల్లో చేతివాటం
- అవసరానికి అక్కరకురాని ప్రభుత్వ వైద్యం
- అరకొర సేవలపై మండిపడుచున్న భాధితులు
- ఎక్స్ రే తీయించుకున్న వారి సెల్ ఫోన్ పోటోలే రిపోట్లు
- కనీసం ఈసీజీ పేపర్ కూడా కరువే
- 8గంటలు డ్యూటీ చేయడం ఎప్పుడో మానేశారు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు దుర్భరంగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వైద్యసేవలందక రోగులు అవస్థలు పడుతున్నారు. ఏదైన అరోగ్య సమస్య తలెత్తనచో వెంటనే సమీప ఆస్పత్రులకు వెళ్ళే భాధితులకు అక్కడి పరిస్థితులు వెక్కిరిస్తున్నాయి. ప్రతి రోజు ప్రభుత్వ ఆస్పత్రులకు భారీగానే ఔట్ పేషెంట్లు వస్తున్నను అన్ని ఉన్న "అల్లుని నెత్తిన శని" అన్న చందగా ఇక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బంది ఇష్టానుసారం నిర్వహిస్తున్న విధులతో రోగులు ఖంగు తింటున్నారు. ఇక 24 గంటలు పనిచేసే ఆస్పత్రుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. కేవలం పేరుకే 24 గంటలు. కాని అక్కడ పనిచేసే సిబ్బంది మాత్రం అందుబాటులో ఉండరు. అత్యవసర పరిస్థితులు, ప్రమాదాల్లో గాయపడిన భాధితులు ఆసుపత్రికి వస్తే మొక్కుబడిగా వైద్యం చేసి పెద్ద ఆస్పత్రులకు పంపడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే సిబ్బంది డిప్యుటేషన్లపై నగరంలోని వివిధ ఆస్పత్రులకు వెళ్ళడంతో రోగులకు సమయానుకూలంగా వైద్యసేవలు అందుబాటులో లేకుండ పోగా మిగిలిన ఆ కొద్ది సిబ్బంది వారంలో అప్పుడప్పుడు వచ్చి బాధ్యతనంతా కాంట్రాక్టు సిబ్బందికి అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రుల భారిన పడి సర్వస్వం కోల్పోతున్న సంఘటనలెన్నో సజీవంగా ఉన్నాయి.

### అందుబాటులో లేని మందులు..

ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మేరకు మందులు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు. కనీసం అందుబాటులో ఉండాల్సిన బీపీ, షూగర్ టాబ్లెట్లు కూడా అందుబాటులో లేక రోగులు మందుల కోసం ఆస్ప త్రికి వచ్చి ఖాళీ చేతుల్తో వెళ్లి మందుల షాపుల్లో కొనుకుంటున్నారు. వైద్యులు సరిగా విధులు హాజరవకపోవడంతో ఆస్పత్రుల్లో ఏ మందులు అందుబాటులో ఉన్నయో, లేవో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే సిబ్బంది రోగులపై తమ ప్రతాపం చూపుతు దురుసుగా ప్రవర్ధించడంతో అసహణానికి గురవుచున్నారు. ఈ మందులు లేని ఆస్పత్రులు తమకు ఎందుకని, ప్రభుత్వం మందులను సరఫరా చేస్తున్నా అధికారులే తెప్పించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో ఎక్స్రే తీయించుకున్న వారికి కనీసం ఎక్స్రే ఫిలిం కూడా లేకపోవడంతో సెల్ఫోన్లో ఫొటో తీసి ఇదే ఎక్స్రే రిపోర్టు అని ఇస్తున్నారని రోగులు వాపోతున్నారు. దీంతో పాటు ఈసీజీ పేపర్ కూడా అందుబాటులో ఉండటం లేదని సమాచారం.

### ఓపి అయిపోతే తాళాలే..

ఓపి సమయం అయిపోగానే గదులన్ని మూతపడుతున్నాయని అత్యవసర పరిస్థితుల్లో గ్రామాల నుంచి వచ్చే గర్భిణులు, ఇతర రోగులకు చూసే నాథుడే లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు.

మధ్యాహ్నం ఒంటి గంట దాటిన వెంటనే ఎక్స్రే, ల్యాబ్, ఫార్మాసిస్ట్ రూమ్లకు తాళం వేసి ఉండడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లోని పి.ఎచ్.సి లలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా డాక్టర్లు, సిబ్బంది 8 గంటల డ్యూటీ చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 4 గంటలు చేసిన తరువాత అందుబాటులో ఉండడం లేదని ప్రైవేటు ఆసుపత్రులకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే చోరవ తీసుకొని వైద్యశాఖలో నెలకొన్న అనిచ్చితిని తొలగించి సమయానుకూలంగా రోగులకు మెరుగైన వైద్య సేలలు అందేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రజలు కోరుచున్నారు.

## శ్రీశైల దేవస్థానంలో మరోసారి

# వెలుగు చూసిన టికెట్ల అక్రమాలు

- టికెట్ల అవినీతి అక్రమాలలో అధికారులు, సిబ్బంది - గతంలో ఇదే తరహాలో టికెట్ల స్కాం
- ప్రస్తుతం గుర్తు చప్పుడు కాకుండా టికెట్లను జారీ చేస్తున్నట్లు అనుమానాలు
- ఏసీబీ అధికారులతో విచారణ చేపించి అధికారులను, సిబ్బందిని టెర్మినేట్ చేయాలని భక్తుల డిమాండ్






**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** శ్రీశైలంలో అవినీతి అక్రమాలు బాగా చోటు చేసుకుంటున్నాయి. కొంతమంది అధికారులు అవినీతికి పాల్పడుతూ దేవుడికే శతగోపరం పెడుతున్నారు. శ్రీశైలం లో శు క్రవారం ఓ భక్తుడు 26.01.24 నా గో సేవ టికెట్ బుక్ చేసుకుంటే 13.12.23వ తేదీ టికెట్ బుక్ కావడంపై భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానం అధికారులు 9అండ్9 సాఫ్ట్వేర్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించింది. భక్తులు ఆ ఆన్లైన్ వెబ్సైట్లో టికెట్లు బుక్ చేసుకుంటే తేదీలు తారుమారుగా పడుతున్నాయి. ఆ భక్తుడు టికెట్ బుక్ చేసుకుని దర్శనానికి వెళ్లే సమయంలో టికెట్ల స్కానింగ్ వద్ద బయటపడ్డ బాగోతం ఈ టికెట్ స్కాన్ కాకపోవడంతో గుర్తించిన దేవస్థానం స్కానింగ్ సిబ్బంది వెంటనే దేవస్థానం అధికారులు గుట్టు చప్పుడు కాకుండా భక్తులని దర్శనానికి పంపించడంతో అధికారుల అవినీతి బయటపడింది, దేవస్థానం అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అయితే గతంలో 2017లో శ్రీశైల దేవస్థానంలో అభిషేక సేవ టికెట్స్ లలో కూడా మూడు కోట్ల 20 లక్షలు అక్రమాలను గుర్తించిన ఏసీబీ అధికారులు అప్పుడు శాశ్వత ఉద్యోగస్తులు 11 మందిని సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మరల ప్రస్తుతం అదే కోణంలో టికెట్లు రావడంతో మరల అదే స్కాం క్లుప్తంగా జరుగుతుందని అర్ధమవుతుందని వెంటనే దీనిపై ఏసీబీ విచారణ చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ అధికారులు బాగా అవినీతి అక్రమాలకు పాల్పడడం సహజంగా మారిందని ఇలా అవినీతికి పాల్పడే అధికారులు సిబ్బందిని వెంటనే తొలగించాలని భక్తులు కోరుతున్నారు.




## అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం

# దృష్టి కేంద్రీకరించాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ప్రజలకు మేలు చేసేలా, హైదరాబాద్ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. బేగంపేట్ హోటల్ హరిత ప్లాజాలో అభివృద్ధి కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. దిశ కమిటీ చైర్మన్ హోదాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం సుధీర్ఘంగా నాలుగు గంటల పాటు కొనసాగింది. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్తో పాటు వివిధ శాఖల అధికారులు, దిశ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో మాదిరిగానే శనివారం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ కమిటీ) సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, విద్యుత్ సంబంధిత సమస్యల గురించి చర్చించడం జరిగింది. దిశా కమిటీ చైర్మన్గా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతో పాటు ప్రజా సమస్యలు, కీలకాంశాలపై చర్చించానని తెలిపారు.

హైదరాబాద్ నుంచి తెలంగాణకు 80 శాతం రెవెన్యూ వస్తోంది. ప్రతిరోజు సుమారు 10 లక్షల మంది హైదరాబాద్కు రాకపోకలు జరుపుతుంటారు. హైదరాబాద్ నగర ప్రజల కోసం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయి. కార్మికులు ధర్నాలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం డ్రైనేజీ సమస్యలతో పాటు డ్రింకింగ్ వాటర్ సదుపాయం కల్పించాలి. హైదరాబాద్లోని అంగన్వాడీలు, పాఠశాలలు, హాస్టల్స్ కిరాయి బిల్డింగుల్లో కొనసాగుతున్నాయి. పేదపిల్లలు చదువు కోసం సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి
కేంద్రీకరించడం లేదు. కేంద్ర ప్రభుత్వం 29 మైనారిటీలకు సంబంధించి స్కూళ్లకు నిధులు విడుదల చేసింది. మైనారిటీ, మెజారిటీ అనే తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోంది. రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ను అంతర్జాతీయ ప్రమాణాలతో కేంద్ర ప్రభుత్వం రూ. 715 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణలో సహకారం అందించడం లేదు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో పార్కింగ్తో పాటు ప్రయాణికులకు సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నాంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ మూడు టర్మినల్స్కు అదనంగా చర్లపల్లి దగ్గర మరో టర్మినల్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నాం. చర్లపల్లి రైల్వే టర్మినల్కు భూమిని సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అంబర్పేట్, ఉప్పల్ ÷÷-లఓల్గ÷వర్లు రాష్ట్ర ప్రభుత్వ సహకారం కొరవడిన కారణంగానే పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించకపోయినా ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేయడం జరిగింది. కొమురవెల్లి మల్లన్న దేవాలయానికి పెద్దఎత్తున భక్తులు వెళ్తారు. అక్కడ రైల్వేష్టేషన్ నిర్మాణానికి త్వరలోనే భూమిపూజ చేస్తాం. హైదరాబాద్తో పాటు తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేస్తున్నాం కిషన్ రెడ్డి చెప్పారు.

# త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ

- ప్రక్రియ ప్రారంభించనున్న సర్వీస్ కమిషన్
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం(ప్రశ్న న్యూస్) :** త్వరలోనే నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కవ్యాఖ్యానించారు. టీఎస్పీఎస్సీ సభ్యులను నియమించామని..దీంతో కమిషన్ ఇక పూర్తిస్థాయిలో పనిచేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల నియాక ప్రక్రియ కొనసాగుతుందని అన్నారుఇంతకాలం నిరుద్యోగులకు సరైన ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తెలంగాణ కోసం పోరాడినా ఉద్యోగాలు రాకపోవడంతో గత పదేళు ్లగా వారు ఆందోళనలో ఉన్నారని అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. శనివారం నాడు చిలుకూరులో పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆరోపించారు. పదేళ్ల పాలనకు ప్రజలు చరమగీతం పాడారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్ల సంపదను దోచుకున్నారని మండిపడ్డారు. ఆ పార్టీకి త్వరలోనే దిమ్మతిరిగే జవాబు చెబుతామని హెచ్చరించారు. ప్రజల సంపదకు కస్టోడియన్గా ఉంటామని హామీ ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రి పర్యటనలకు వస్తే ముందస్తుగానే అరెస్టులు చేసే సంస్కృతి ఉండేదని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వాళ్లు ఉండాలి... అందుకే ధర్నా చౌక్ని తెరిపించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రభుత్వాల సహకారం లేకున్నా గ్రామాల అభివృద్ధి

- పాములపర్తికి ప్రత్యేకంగా 35 లక్షల నిధులు మంజూరు
- సర్పంచ్ల కృషి మరువలేనిదన్న మంత్రి పొన్నం

**సిద్దిపేట (ప్రశ్న న్యూస్):** గత ఐదేళ్లలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారం లేకున్నా గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్ లు శక్తికి మించి కృషి చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి,పాములపర్తి గ్రామ సర్పంచ్ తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి పాములపర్తి గ్రామాభివృద్ధికి రూ. 35 లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ అభియాన్ చట్టాన్ని తీసుకువచ్చారని చెప్పారు పొన్నం. కాంగ్రెస్ హయాంలో జవహర్ యోజన పథకం ద్వారా ఢిల్లీ నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు వచ్చేలా పాలన సాగిందన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పట్టించుకోలేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉన్నందున..మరిన్ని కొత్త బస్సులతో సౌకర్యాన్ని మెరుగు పరిచేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 420 గ్రామాలలో ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు తీసుకున్నందుకు అభినందించారు పొన్నం

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588